# COMMUNIST PARTY OF INDIA

Telangana State Council

3-6-201, Makhdoom Bhavan, Himayatnagar, Hyderabad- 500 029

Phone Nos: 040-23224966 & 23227942  Reception: 040-2322 3338


==========================================================================

**హైదరాబాద్,**

27.03.2020.

ప్రచురణార్థం/ప్రసారార్థం

**శీయుత కె. చంద్రశేఖరరావు గారు**

**గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.**

**ముఖ్యమంత్రి గారికి, నమస్కారం.**

**విషయం:- కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలతోపాటు దినసరి కూలీలను, నిరుపేదలను ఆదుకోవడానికి, రైతుల వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టుట గురించి.**

తమరి దృష్టికి తెచ్చునది ఏమనగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరపున మీరు, కేంద్ర ప్రభుత్వం తరపున ప్రధానమంత్రి గారు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించారు. ప్రధానంగా భవన నిర్మాణ రంగంలో పనిచేసే దినసరికూలీలలో ఎక్కువ భాగం పల్లెలు, గ్రామాల నుండి హైదరాబాద్ నగరానికి వచ్చి కూలిపని చేసుకొని పొట్టుబోసుకుంటున్నారు. లాక్‌డౌన్‌తో వీరందరికి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వీరికి తెల్లకార్డులు గ్రామాల్లో ఉన్నాయి. వీరు ఇక్కడ ఉంటున్నారు. వారు గ్రామాలకు వెళితేనే ప్రభుత్వాలు ఇచ్చే రేషన్, సహాయం అందుకోగలుగుతారు. ఇటువంటి తరుణంలో ఆర్టీసి బస్సులన్నీ డిపోల్లో ఖాళీగా ఉంటున్నందున దినసరి కూలీలను వారి గ్రామాలకు పంపించడానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం సబబుగా ఉంటుంది.

ప్రస్తుత తరుణంలో ఇటువంటి కూలీలకు గ్రామాల్లోనే ఉపాధి హామీ పథకం పనులు కల్పించడం ద్వారా కొంత అభివృద్ధి జరుగుతుంది. పేదల పొట్ట గడస్తుంది. నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీలో దినసరి వేతనం కూడా పెంచింది. ఈ పథకం రెండు విధాలుగా ఉపయోగపడుతున్నందున ఉపాధి పనులు చేపట్టి కూలీలందరికి పనికల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మా పార్టీ అభిప్రాయపడుతున్నది.

గ్రామాల్లో కూడా వ్యవసాయ పంటలు చేతికి అందుతున్న తరుణమిది. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి కరోనా కట్టడి మూలంగా రవాణా స్తంభించిపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతూ దిక్కుతోచని స్థితిలో ఆవేదన పడచున్నారు. రైతులను నుండి వ్యవసాయ ఉత్పత్తులను గ్రామాల్లోనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తమరు ప్రకటించారు. దీని అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మీ దృష్టికి తెస్తున్నాను.

పై అంశాలను దృష్టిలో పెట్టుకొని పొట్టచేతబట్టుకొని గ్రామాల నుండి వచ్చిన దినసరి కూలీలకు, గ్రామీణ పేదలకు ప్యాకేజీని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకం పనులకు నిధులు విడుదల చేయాలని కోరుతున్నాము. గ్రామాలలో ఉన్న రైతు కూలీలను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రభుత్వం ఆలోచించాలని, ఇందుకు మరొక 2000 కోట్ల రూ॥లు అదనంగా కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**అభివందనములతో,**



**చాడ వెంకటరెడ్డి**

సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి.